క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్డీఓ


ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి

గంగవరం: పలమనేరు ఆర్డీవో, ఆర్వో మనోజ్‌కుమార్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. పలమనేరు ఆర్డీవోగా ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కుటుంబంతో సహా గంగవరం సాయిగార్డెన్ సిటీలో నివాసం ఉంటున్నారు. దీంతో ఆయన స్వస్థలం రాయచోటి నుంచి ఓటును ఇక్కడికి బదిలీ చేసుకున్నారు. గంగవరం జెడ్పీ హైస్కూల్‌లో పోలింగ్ సరళిని పరిశీలించిన ఆయన అక్కడే 88వ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు.

చోరీకి యత్నించిన యువకులను చితకబాదారు



చోరీకి యత్నించిన సుమన్, విభూషణ్

కుప్పం రూరల్: చోరీకి యత్నించిన బిహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులను గ్రామస్తులు చితకబాది పోలీసులకు అప్పగించిన సంఘటన సోమవారం కుప్పం మండలం దళవాయికొత్తపల్లెలో చోటుచేసుకుంది. వివరాలు..గ్రామానికి చెందిన ముని కుటుంబ సమేతంగా ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్లడంతో ఇంట్లో వికలాంగుడైన ముని అన్న మాత్రమే ఉన్నాడు. దీనిని గమనించిన సుమన్, విభూషణ్ అనే ఇద్దరు బిహారీ యువకులు ముని ఇంట్లో ప్రవేశించి దొంగతనానికి యత్నించారు. ఇంతలో ముని అన్న కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు ఆ యువకులను పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు.

సరదాగా.. కాసేపు


దుకాణం వద్ద టీ తాగుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. పోలింగ్ శాతం బాగా నమోదు కావడంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి నాయకులు, కార్యకర్తలతో సరదాగా గడిపారు. ఒక టీ దుకాణం వద్ద కూర్చుని టీ తాగారు.

జీడీనెల్లూరులో టీడీపీ నీచరాజకీయం

- ప్రైవేటు బౌన్సర్ల పేరిట రౌడీషీటర్లను దింపిన టీడీపీ అభ్యర్థి థామస్
- స్క్రాచ్ కార్డు పేరిట ఓటర్లను మభ్య పెట్టిన వైనం


టీడీపీ అభ్యర్థి థామస్ చెన్నై నుంచి తీసుకొచ్చిన రౌడీషీటర్లు

కార్వేటినగరం: గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గస్థాయిలో 79.90 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నడూ లేని కర్ణాటక, తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

శృతిమించిన టీడీపీ ఆగడాలు

టీడీపీ అభ్యర్థి థామస్ చెన్నై నుంచి ప్రైవేటు బౌన్సర్ల ముసుగులో రౌడీషీటర్లను తీసుకొచ్చి దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నూరులో పోలింగ్ బూత్ వద్దకు చేరుకుని మీరు ఎవరు ? ఎందుకు వచ్చారని నిలదీయడంతో టీడీపీ అభ్యర్థి థామస్ వాగ్వాదానికి దిగారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెన్నై నుంచి రౌడీషీటర్లను తీసుకొచ్చి ఓటర్లను ఇబ్బంది పెడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చెదరగొట్టారు. వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని లేనిపక్షంలో నిరసనకు దిగుతామని మంత్రి హెచ్చరించడంతో కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ వెంకటకృష్ణ హామీ ఇచ్చారు. టీడీపీ ఇన్‌చార్జ్ థామస్ ఓటింగ్ నాడు కూడా నీచరాజకీయాలకు తెరలేపారు. రూ.500 విలువ చేసే స్క్రాచ్ కార్డులు లాంటివి పంపిణీ చేస్తూ టీడీపీకి ఓటు వేస్తే మీ ఖాతాల్లో రూ.5 వేలు జమ అవుతాయని చెప్పి పంచారు.


జక్కిదొనలో రచ్చ చేస్తున్న టీడీపీ నాయకులు

పోలింగ్ జాతర

- సోమవారం రాత్రి 6.30 వరకు 73 శాతం పోలింగ్ నమోదు
- ఉదయం 6 గంటలకే బారులు తీరిన ఓటర్లు


వి.కోట: బండపల్లె పోలింగ్ బూత్‌లో రాత్రి 8 గంటలు దాటినా క్యూలో ఉన్న ఓటర్లు

పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన సాధారణ ఎన్నికలు చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ పర్యాయం నియోజకవర్గంలో 73 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 306 పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు బారులు తీరారు. నియోజకవర్గంలో మొత్తం 2,67,896 ఓటర్లున్నారు. పోలింగ్ ప్రారంభమవడానికి ముందే ఓటర్లతో పోలింగ్ కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. ఎండ తీవ్రంగా ఉండడంతో ఓటర్లు క్యూలలో ఇబ్బందులు పడ్డారు.

తోటకనుమలో ఓటు హక్కు వినియోగించుకున్న వెంకటేగౌడ

పలమనేరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటేగౌడ సతీసమేతంగా ఆయన స్వగ్రామమైన తోటకనుమలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీడీపీ అభ్యర్థి అమరనాథరెడ్డి కెళవాతిలో ఓటేశారు.

బూత్‌లవద్ద టీడీపీ నేతల ప్రచారాలు

నియోజకవర్గంలోని పలు బూత్‌ల వద్ద టీడీపీ నాయకులు సైకిల్‌కు ఓటేయాలంటూ బెదిరింపులకు దిగారు. కొన్నిచోట్ల నాయకులు సైకిల్ గుర్తును చూపిస్తూ టీడీపీకే ఓట్లేయాలని కోరడం కనిపించింది. అయినా అక్కడ ఉన్న ఎన్నికల సిబ్బంది వారిని కట్టడి చేయలేదు.

అధికారులు, పోలీసులు టీడీపీకే అనుకూలంగా...

ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు పోలీసులు, ఎన్నికల అధికారులు సైకిల్‌కే ఓటేయాలంటూ బెదిరించి ఓట్లు వేయించినట్టు తెలిసింది. దీనిపై స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.

బైరెడ్డిపల్లెలో స్వల్ప ఉద్రిక్తత

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లెలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక మెయిన్‌రోడ్డులో టీడీపీ అభ్యర్థి ఎన్. అమరనాథ రెడ్డి వెళ్తుండగా ఆ పార్టీ నాయకులు జేజేలు పలికారు. కొంతసేపటికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ అక్కడకు చేరుకోవడంతో ఆ పార్టీ నేతలు భారీగా స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో మాట్లాడి, అక్కడి నుంచి పలమనేరు వైపు వెళ్తున్న ఎన్.వెంకటేగౌడ కారు వద్దకు టీడీపీ కార్యకర్తలు వెళ్లి జై తెలుగుదేశం, జై అమరన్న అంటూ నినాదాలు చేసి రెచ్చగొట్టారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. ఇక, మండలంలో 48 పోలింగ్ బూత్‌లలో 43,421 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించేలా ఏర్పాట్లు చేశారు. కొన్ని చోట్ల పోలింగ్ సమయం ముగిసే వేళకు సైతం ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉండడంతో రాత్రి 7.30 గంటలైనా పోలింగ్ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్‌ఐ క్రిష్ణయ్య బందోబస్తు నిర్వహించారు.

వి.కోటలో 75.18 శాతం పోలింగ్

వి.కోట: మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 75.18 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం ఏడు గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణులు, చంటిపిల్లలతో సహా తల్లులతో పోలింగ్ బూత్‌లకు వచ్చారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ దంపతులు మండలంలోని తమ స్వగ్రామమైన తోటకనుమ పంచాయతీలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలోని ఎస్.బండపల్లె, నెర్నిపల్లె, జవ్వనపల్లె పంచాయతీలోని పోలింగ్‌బూత్‌లలో రాత్రి 8 గంటలైనా పోలింగ్ కొనసాగింది. ఎస్ బండపల్లెలో అయితే ఆ సమయంలో దాదాపు 800 ఓటర్లు క్యూలో ఉన్నారు.

రాత్రయినా జనమే జనం..

ఎస్.బండపల్లె, కుమ్మరమడుగు, జవునపల్లె, నెర్నిపల్లె, లింగాపురం, తోటకనుమ పోలింగ్ బూత్‌లలో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. బండపల్లెలో అయితే రాత్రి 8 గంటలైనా 700–800 మంది వరకు ఓటర్లు క్యూలో ఉన్నారు. మొత్తానికి ఈసారి పోలింగ్ జాతరను తలపించేలా ఓటర్లు పోటెత్తారు.


వి.కోట: ఓటు వేయడానికి వీల్ చైర్‌లో వచ్చిన వృద్ధురాలు

విజయం మనదే!

- ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- జీవితాంతం మీకందరికీ తోడుగా ఉంటా
- పలమనేరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెంకటేగౌడ

పలమనేరు: సోమవారం జరిగిన ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదేనని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని పలమనేరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెంకటేగౌడ పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, న్యాయానికి–అన్యాయానికి జరిగిన పోరాటంలో ప్రజలే విజయం సాధిస్తారన్నారు. టీడీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఆఖరుకు ప్రజలే వారికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. వైఎస్సార్‌సీపీకోసం కష్టపడిన ప్రతి నాయకునికి, కార్యకర్తకు, బూత్ కమిటీ, పార్టీ అనుబంధ విభాగాలు, మహిళా సోదరీమణులు, వలంటీర్లు, మైనారిటీలు.. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా నిలిచిన వారందరికీ జీవితాంతం తోడుగా ఉంటానని ప్రకటించారు.


వి.కోట: బండపల్లె పోలింగ్ బూత్‌లో రాత్రి 8 గంటలు దాటినా క్యూలో ఉన్న ఓటర్లు


వి.కోట: ఓటు వేయడానికి వచ్చిన దివ్యాంగురాలు



పలమనేరులో ఓటర్ల క్యూ


పలమనేరు : పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లు


ఓటేసేందుకు వచ్చిన శతాధిక వృద్ధురాలు


పలమనేరు : ఓటేసేందుకు టాటా ఏస్‌లో వచ్చిన ఓ గ్రామీణ కుటుంబం




టీడీపీకి అనుకూలంగా ఓట్లేసిన అధికారిణిపై ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, బైరెడ్డిపల్లె: ఓటు హక్కు వినియోగించుకున్న డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు, బైరెడ్డిపల్లె: ఓటు వేసేందుకు క్యూలో నిలిచిన ఓటర్లు

ప్రశాంతంగా ఎన్నికలు

- మొరాయించిన ఈవీఎంలు
- మందకొడిగా సాగిన పోలింగ్
- ఉదయం నుంచి బూత్‌ల వద్ద బారులు తీరిన ఓటర్లు
- రాత్రి 10 గంటల వరకు 17 బూత్‌లలో కొనసాగిన పోలింగ్


కుప్పం: కొత్తపేట పాఠశాల వద్ద బారులు తీరిన ఓటర్లు

కుప్పం: కుప్పం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో 243 పోలింగ్ బూత్‌లలో అసెంబ్లీ , పార్లమెంట్ స్థానాలకు సంబంధించి పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సాగింది. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సోమవారం ఉదయం నుంచే పోలింగ్ బూత్‌ల వద్ద వద్ద బారులు తీరారు. మండుటెండలో క్యూలలో గంటల తరబడి నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల , కొత్తపేట ఎంపీపీ స్కూల్, పాతపేట పాఠశాలతో పాటు పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ మందకొడిగా సాగింది. దీంతో గంటల పాటు పోలింగ్ ఆలస్యం కావడంతో ఓటర్లు ఎండలో క్యూలో నిలబడలేక అవస్థలు పడ్డారు. రాత్రి పది గంటల వరకు నియోజకవర్గంలోని 17 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ కొనసాగింది.

ఓటు హక్కును వినియోగించుకున్న భరత్

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ తన సతీమణి దుర్గా పద్మినితో కలసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో ఆర్‌పేట పాఠశాలలో భరత్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్ ఓటు వేశారు.

కుప్పం రూరల్: కుప్పం మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద క్యూ కట్టారు. ఉదయం 7 గంటల నుంచి ఓటింగ్ ప్రారంభం కాగా, డీకే పల్లె పోలింగ్ స్టేషన్‌లో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ కొంత ఆలస్యమైంది. ఇక్కడ మినహా అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ సజావుగా సాగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు బయటి ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వచ్చి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మోట్లచేను, కంగుంది, డీకేపల్లె, జరుగు తదితర ప్రాంతాల్లో పోలింగ్ ఆలస్యం కావడంతో క్యూలలో ఉన్న ఓటర్లకు అధికారులు స్లిప్పులు ఇచ్చి రాత్రి 7 గంటల వరకు అనుమతి ఇచ్చారు. వెండుగంపల్లెలో మధ్యాహ్నం 3 గంటలకే జనం పూర్తిగా ఓట్లు వేశారు.

టీడీపీ నాయకుల కవ్వింపులు

గోనుగూరులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టీడీపీ జిందాబాద్... చంద్రబాబు జిందాబాద్ అంటూ నినాదాలు చేయడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. అయితే దీనికేమీ వైఎస్సార్ సీపీ శ్రేణులు రెచ్చిపోకుండా సమన్వయం పాటించాయి. అలాగే పోలీసులు జోక్యం చేసుకుని ఉద్రిక్తతకు తెరదించారు. అలాగే ఇదే గ్రామంలో పదే పదే టీడీపీ నాయకులు పోలింగ్ స్టేషన్‌కు వెళ్లి వస్తుండడంతో వైఎస్సార్ సీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 42 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. యామగానిపల్లెలో 3 గంటలు, అగరం, నల్లగాంపల్లెలో అర్ధగంట పాటు ఈవీఎంలు పనిచేయక మొరాయించాయి. దీంతో పోలింగ్ ఆలస్యమైంది. ఓటర్లు క్యూలో ఉండి రాత్రి 8 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో కన్నా ఈ పర్యాయం పోలింగ్ శాతం పెరిగిందని అధికారులు చెప్పారు.


కుప్పం రూరల్ : వెండుగంపల్లెలో మధ్యాహ్నం 3 గంటలకే ఓటింగ్ పూర్తి కావడంతో ఖాళీగా ఉన్న దృశ్యం


కుప్పం రూరల్: డీకే పల్లెలో ఉదయం 7 గంటలకే బారులు తీరిన ఓటర్లు


గుడుపల్లె: అగరంలో ఓటును వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

కొండమల్లీశునికి ప్రత్యేక పూజలు

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్‌ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భక్తి ప్రపత్తులతో పూజలు చేశారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. ఇందులో భాగంగా ఆలయ ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

తిరుపతి సిటీ: ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో పరిరక్షింపబడాలంటే వందశాతం పోలింగ్ నమోదు కావాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, జ్ఞానపీఠ్ మూర్తి దేవీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్ అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక మహిళా వర్సిటీలో ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు పలు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. కానీ ప్రధానంగా నగరాలలో ఓటింగ్ శాతం ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవడం బాధాకరమన్నారు. యువత ఓటు హక్కు వినియోగంపై చైతన్యవంతులై తమ సమీప బంధువులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి అవసరం ఉందన్నారు. తన వయస్సు 85ఏళ్లు అని, కేవలం ఓటు వేయడానికి హైదరాబాదు నుంచి తిరుపతికి రావడం జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించి ఓటు హక్కును విధిగా ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని కోరారు.

క్లుప్తంగా

రెండోసారి జగన్ సీఎం అవుతారు

సదుం: రెండోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతారని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. ఎర్రాతివారిపల్లెలో మీడియాతో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించనున్నట్లు తెలిపారు. దేవుని దయ, ప్రజల ఆశీస్సులతో జగన్ సీఎం అవుతారన్నారు. ఎన్ని దుష్టశక్తులు అడ్డుకున్నా..దేవుని దయ..ప్రజల ఆశీస్సులు ఉండడంతో దీనిని ఎవరూ అడ్డుకోలేరన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న శైలజ



ఐరాల: జగనన్న సంక్షేమ పాలనకు ప్రజలందరూ పట్టం కడతారని, మళ్లీ సీఎంగా జగనన్నను రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం అగరంపల్లె జెడ్పీ హైస్కూల్‌లో ఆమె తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వంద శాతం పోలింగ్ నమోదు కావాలి



ఓటు హక్కు వినియోగించుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్

తిరుపతి సిటీ: ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో పరిరక్షింపబడాలంటే వందశాతం పోలింగ్ నమోదు కావాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, జ్ఞానపీఠ్ మూర్తి దేవీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్ అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక మహిళా వర్సిటీలో ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు పలు అవగాహనా కార్యాక్రమాలను చేపడుతున్నారన్నారు. కానీ ప్రధానంగా నగరాలలో ఓటింగ్ శాతం ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. యువత ఓటు హక్కు వినియోగంపై చైతన్యవంతులై తమ సమీప బంధువులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి అవసరముందని తెలిపారు. తన వయస్సు 85ఏళ్ల అని, కేవలం ఓటు వేయడానికి హైదరాబాదు నుంచి తిరుపతికి వచ్చానన్నారు. రాజ్యాంగం కల్పించి ఓటు హక్కును విధిగా ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని కోరారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్డీఓ



గంగవరం: పలమనేరు ఆర్డీఓ, ఆర్వో మనోజ్‌కుమార్ రెడ్డి సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పలమనేరు ఆర్డీఓగా ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కుటుంబం సహా గంగవరం సాయిగార్డెన్ సిటీలో నివాసం ఉంటున్నారు. దీంతో ఆయన స్వస్థలం రాయచోటి నుంచి ఓటును ఇక్కడికి బదిలీ చేసుకున్నారు. గంగవరం జెడ్పీ హైస్కూల్‌లో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించిన ఆయన అక్కడే 88వ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. పలమనేరు ఆర్డీవోగా విధులు నిర్వహిస్తూ ఒక ఐఏఎస్ అధికారి మొట్టమొదటి ఓటును గంగవరంలో వినియోగించడం చరిత్రలో ఇదే మొదటిసారి.

కొండమల్లీశునికి ప్రత్యేక పూజలు



వెదురుకుప్పం: మండలంలోని డీఆర్ఎస్‌కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞానప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేకువ జామునే సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భక్తి ప్రపత్తులతో పూజలు చేశారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఇందులో భాగంగా ఆలయం ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు.

రొంపిచెర్లలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



కల్లూరు హైస్కూల్లో బారులు తీరిన మహిళలు



సదుం: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీ మిథున్ రెడ్డి



పోలింగ్ ప్రశాంతం



రొంపిచెర్ల మండలం పెద్దమల్లెలలో బారులుతీరిన ఓటర్లు

సదుం: మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎర్రాతివారిపల్లెలో మంత్రి పెద్దిరెడ్డి, ఆయన సతీమణి పెద్దిరెడ్డి స్వర్ణలతమ్మ, ఎంపీ మిథున్ రెడ్డి దంపతులు, కుమార్తె శ్రీశక్తి, తల్లి పద్మావతమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, వ్యసాయ సలహామండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, పెద్దిరెడ్డి ఇందిరమ్మ, వేణుగోపాల్‌రెడ్డి, నిశాంత్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బూరగమంద పోలింగ్ కేంద్రాన్ని మంత్రి పెద్దిరెడ్డి, సదుం పోలింగ్ కేంద్రాన్ని ఎంపీ మిథున్‌రెడ్డి పరిశీలించారు. సదుం, అమ్మగారిపల్లె పోలింగ్ కేంద్రాన్ని టీడీపీ అభ్యర్థి చల్లా బాబు పరిశీలించారు. సదుం పోలింగ్ కేంద్రాన్ని మాజీ సీఎం, బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. మండలంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉదయం నుంచే క్యూలలో బారులు తీరారు.



బూరగమంద పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

టీడీపీ డ్రామా

బూరగమందలో పోలింగ్ ఏజెంట్లను గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని ప్రచారం సాగింది. పంపకాల డబ్బును ఓటర్లకు పంచకుండా స్వాహా చేసేందుకే కిడ్నాప్ డ్రామాకు తెరతీసినట్టు పలువురు ఆరోపిస్తున్నారు.



వృద్ధురాలిని తీసుకొస్తున్న సహాయకులు

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 22,476 మంది ఓటర్లు ఉండగా పురుషులు 10.968 మంది, మహిళలు 11.508 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 80 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సుకుమార్ భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. రొంపిచెర్ల, బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలలో పోలింగ్ సరళిని రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించారు. రొంపిచెర్ల పోలింగ్ బూత్‌లో వెలుతర తక్కువ ఉందని ఓటర్లు చెప్పడంతో ఎన్నికల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారించారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవడానికి కల్లూరు హైస్కూల్లో మహిళలు బారులుతీరారు. ఉదయమే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు అధికసంఖ్యలో చేరుకున్నారు. ఎన్నికలు సైతం ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగియి. పోలీసులు ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చౌడేపల్లెలో ..

చౌడేపల్లె: మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. గంటల తరబడి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలైన్లలో వేచి ఉండి మరి ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఏడు పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ ప్రక్రియను అధికారులు చేపట్టారు.87 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. నిర్ణీత గడువు 6 గంటల లోపల పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకొని ఓటర్లకు అధికారులు ఓటు హక్కు వేసేలా చర్యలు చేపట్టారు. పుదిపట్ల , చింతమాకులపల్లె పోలింగ్ కేంద్రాలను అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు తనిఖీ చేసి పోలింగ్ సరళిను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నుంచి ఫిర్యాధు రావడంతో తనిఖీ చేశామని ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. పెద్దకొండామర్రి పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో అధికారులు చర్యలు చేపట్టి పోలింగ్ ప్రకియ జరిగేందుకు చర్యలు చేపట్టారు. చారాల పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీ నాయకులతో వాగ్వాదం, జెడ్పీటీసీ సభ్యుడు దామోదర రాజు, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు చేరుకొని సమస్యను పీఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. దుర్గసముద్రం పోలింగ్ కేంద్రం వద్ద గాండ్ల పల్లెకు చెందిన శారదమ్మ (100) ఓటు హక్కు వినియోగించుకొంది. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వృద్ధురాలిని తీసుకొచ్చి ట్రై సైకిల్ ద్వారా లోపలికి తరలించి ఓటుహక్కు వేసేలా చర్యలు చేపట్టారు.



దుర్గసముద్రంలో పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్న శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి



రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు






గడ్డంవారిపల్లెలో ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, దుర్గసముద్రంలో ఓటువేసేందుకు వచ్చిన శతాధిక వృద్ధురాలు, చౌడేపల్లె మండలం చారాల వద్ద ఓటు వేసేందుకు క్యూకట్టిన ఓటర్లు, రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగుడు

ముగిసిన ఎన్నికల సమరం



35 యర్రంపల్లె పోలింగ్ కేంద్రంలో శతాధిక వృద్ధురాలు

బంగారుపాళెం: మండలంలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పలు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం అయ్యింది. ఎన్నికల సందర్భంగా మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 12 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మండలంలోని బోడబండ్ల, పాలేరు, మహాసముద్రం పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు సక్రమంగా పనిచేయక పోవడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.. మండలంలో ఎక్కడా ఘర్షణ వాతావరణం చోటు చేసుకోలేదు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. మండలంలో ఉదయం 6 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. మండలంలో 56 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు 7 గంటలకు పోలింగ్ ప్రారంభించారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్‌లో కొంత జాప్యం నెలకొంది. రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. దిగువ తడకర, ఎగువ మత్యం పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు పోలింగ్ సరళిని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పరిశీలించారు. మండలంలోని వృద్ధులు, వికలాంగులను వైఎస్సార్‌సీపీ నేతలు మూడు చక్రాల వాహనాల్లో తరలించి ఓట్లు వేయించారు. తవణంపల్లె ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఐరాలలో..

ఐరాల: మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 43 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ జరగగా, ప్రారంభంలో కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించాయి. మండుటెండలను కూడా లెక్క చేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ పరిశీలించారు.



ఎగువమత్యంలో ఉచిత వైద్యశిబిరం



దిగువ తడకరలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



మొరంపల్లె పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఓటర్లు



జంబువారిపల్లెలో ఓటు వేయడానికి చంటిబిడ్డతో వచ్చిన మహిళ



వీల్ చైర్‌పై వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న సహాయకులు



మత్యంలో వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళుతున్న బంధువులు



ఐరాలలో బారులు తీరిన ఓటర్లు



పేట అగ్రహారం పోలింగ్ కేంద్రం వద్ద ఏఎస్పీ హరిపుల్లా



నలగాంపల్లెలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



బంగారుపాళెం దళితవాడలో సాయంత్రం ఓటు వేసేందుకు క్యూలో ఓటర్లు



పుణ్యసముద్రంలో బారులు తీరిన ఓటర్లు